జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యం

గణతంత్ర వేడుకల్లో ప్రసంగిస్తున్న కలెక్టర్ శివలింగయ్య, వేదికపై ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- **కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య**
- **ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు**
- **హాజరైన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి**
- **అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**
- **జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు**

జనగామ చౌరస్తా, జనవరి 26: జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య తెలిపారు. శుక్రవారం గణతంత్ర వేడుకలు పట్టణ కేంద్రంలోని ధర్మకంచ మినీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా కలెక్టర్ శివలింగయ్య, విశిష్ట అతిథులుగా జనగామ, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కడియం శ్రీహరి, జిల్లా పరిషత్ చైర్మన్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునా లింగయ్య, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పర్మర్ పింకేశ్ కుమార్ హాజరయ్యారు. పోలీస్ పరేడ్‌లో పోలీసుల నుంచి వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాంతో కలిసి కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 16లక్షల 53వేల 502మంది మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసాయం రూ.10లక్షలకు పెంచిన తర్వాత జిల్లాలో ఇప్పటివరకు 1,161 మంది వైద్య సేవలకు రూ.3 కోట్ల 19లక్షల 2వేల 139 ఖర్చయ్యిందని వివరించారు. జిల్లా అధికారులతో పాటు 118 మంది ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ ప్రదానం చేశారు. లింగాల ఘనపూర్ మండలం కళ్లెంకు చెందిన 95 ఏండ్ల స్వాతంత్ర సమరయోధుడు బహదూర్ సింగ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖల ప్రత్యేక స్టాల్స్‌ను సందర్శించి, పలువురు దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు కలెక్టర్ పంపిణీ చేశారు. కాగా, గణతంత్ర వేడుకల్లో ఉదయం ధర్మకంచ మినీ స్టేడియం, రాత్రి కలెక్టరేట్‌లో నిర్వహించిన నృత్యకళా సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కేజీబీవీ బచ్చన్నపేట, మైత్రేయ కూచిపూడి కళాక్షేత్రం, జడ్పీహెచ్‌ఎస్ (బాలికలు) జనగామ, చాగల్లు, ఉప్పుగల్లుకు చెందిన అంగన్‌వాడీ చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు ఉత్సాహపరిచాయి. జనగామ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, కలెక్టరేట్ ఏవో రవీందర్, డీఆర్డీవో మొగులప్ప, డీపీవో రంగాచారి, సీపీవో ఇస్మాయిల్, డీసీఎస్‌వో రోజారాణి, డీఈవో రాము, డీఐఈవో శ్రీనివాస్, డీఏవో వినోద్ కుమార్, సంక్షేమశాఖ అధికారి జయంతి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణప్రియ, ఎస్సీ, బీసీ అభివృద్ధిశాఖ అధికారులు ఎన్ కోర్నేలియస్, బీ రవిందర్, మత్స్యశాఖ అధికారి నాగులు, కార్మికశాఖ అధికారి కుమారస్వామి, ఏసీపీ దేవేందర్ రెడ్డి, అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఎస్సైలు అరుణ్, సృజన్, శ్వేత, తిరుపతి, ప్రవీణ్, రఘు పాల్గొన్నారు. కాగా, జనగామ కలెక్టరేట్, కోర్టు, మున్సిపల్, వ్యవసాయ మార్కెట్, జిల్లా ఆస్పత్రి, డీసీపీ, ఏసీపీ ఆఫీసులతోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం కార్యాలయాలు, వనిత, వాసవీ క్లబ్‌తోపాటు పలు వార్డుల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

జనగామ రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో త్రివిక్రమ్ జాతీయ జెండాను ఎగరవేశారు. తమ కార్యాలయాల్లో ఎంపీపీ మేకల కళింగరాజు, జడ్పీ చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, జడ్పీ సీఈవో అనిల్ కుమార్, అదనపు సీఈవో వసంత, ఎంపీవో ఉప్పుగల్లు సంపత్ కుమార్ పాల్గొన్నారు.

నర్మెట: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయిరమణ, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, ఎంపీడీవో ఖాజానయీ మొద్దీన్, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం మదారపు రవి, ప్రభుత్వ కార్యాలయాల్లో, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నర్మెట చౌరస్తాలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు జాతీయ జెండాతో ప్రదర్శన ఇచ్చారు. ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీ కల్యాణం మురళి, ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్ పాల్గొన్నారు.

పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ శివలింగయ్య, డీసీపీ సీతారాం

పాలకుర్తి రూరల్: తహసీల్దార్ టీ వెంకటేశం, ఎంపీడీఓ వీ అశోక్‌కుమార్, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎస్సై లింగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి జన్ను భాస్కర్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ కార్యాలయంలో చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో డీఈ జీవన్‌కుమార్, శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న, సర్పంచ్ వీరమనేని యాకాంతారావు, ప్రభుత్వ దవాఖానలో డాక్టర్ దువ్వల లింగమూర్తి, స్ఫూర్తి స్పందన, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ బీ సంతోష్‌రెడ్డి, ఎస్సై కే పద్మ, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ రణధీర్‌రావు, మిషన్ భగీరథ కార్యాలయంలో డీఈ సంధ్యారాణి, ఏఈ ప్రశాంతి, కస్తూర్బాలో నవీన, వెలుగు పాఠశాలలో లక్ష్మీ, కిరాణావర్తక సంఘం ఆధ్వర్యంలో మారం శ్రీనివాస్, అధ్యక్షుడు బోనగిరి కృష్ణమూర్తి, విశ్వాస్ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ తాళ్లపల్లి చంద్రశేఖర్, మూల వెంకటేశ్వర్లు తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

స్టేషన్ ఘన్‌పూర్: ఆర్డీవో వాసం రామ్మూర్తి, తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పీఆర్ఏఈ రామకృష్ణారావు, చంద్రన్‌కుమార్, ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ సట్ల రాజు, సంధ్యారాణి, ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు, డీఎల్‌పీవో వెంకటప్రసాద్, దళిత కోళ్ల ఫామ్ సంఘం అధ్యక్షుడు కలకోల యాదగిరి తమ కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించారు. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గణతంత్ర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, సర్పంచ్ తాటికొండ సురేశ్ కుమార్, జడ్పీటీసీ రవి, ఎంపీటీసీలు గుర్రం రాజు, గన్ను నర్సింహులు, కనకం స్వరూపా గణేశ్, ఆకుల కుమార్, కుంబం కుమార్, గట్టు మనోహర్, గట్టు చేరాలు పాల్గొన్నారు.

చిల్పూరు: తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎస్సై వినయ్‌కుమార్, చిల్పూరు ఆలయంలో ఈవో లక్ష్మిప్రసన్న జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, డీటీ విమల, ఆర్ఐ కల్వల శ్రీనివాస్, ఎంపీవో మాధుసూదనాచారి, ఏపీవో మోహన్‌రావు, ఈసీ కిరణ్‌కుమార్, టీఏ చేరాలు పాల్గొన్నారు. చిన్నపెండ్యాలలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, చిల్పూరు ఉద్దెమారి రాజ్‌కుమార్, రాజవరంలో మారెపల్లి, తిరుమల కృష్ణామోహన్‌రెడ్డి, శ్రీపతిపల్లిలో కేశిరెడ్డి ప్రత్యుషా మనోజ్‌రెడ్డి, లింగపల్లిలో ఎద్దునూరి రవీందర్, వెంకటేశ్వరపల్లిలో తోకల దివాకర్‌రెడ్డి, నష్కల్‌లో కర్నెకంటి స్వప్నావెంకటేశ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కంకటి రవీందర్, మారెపల్లి లలితాదేవి శ్యామ్‌కుమార్‌రెడ్డి, తాళ్లపెల్లి ఉమా సమ్మయ్య పాల్గొన్నారు.

రఘునాథపల్లి: తహసీల్దార్ యుగేందర్, ఎంపీడీఓ ఆసీం, జనగామ రూరల్ సీఐ కార్యాలయంలో ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రఘుపతి రఘునాథపల్లిలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్ ఆయా కార్యాయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.

దేవరుప్పుల: తహసీల్దార్ హుస్సేన్, ఎంపీడీవో ఉమామహేశ్వర్, ఎంఈవో చంద్రారెడ్డి, ఏపీఎం వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణాలతో ఆకట్టుకున్నారు.

నర్మెటలో భారీ జాతీయ జెండా ప్రదర్శన

తరిగొప్పుల: ఎంపీడీవో ఆఫీస్‌లో ఇన్‌చార్జి దేవేందర్, తహసీల్దార్ కిష్టయ్య, ఎస్సై దూదిమెట్ల నరేశ్ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ జొన్నగోని హరితా సుదర్శన్ గౌడ్, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల సంజీవ, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్య జూంలాల్ నాయక్, తూపాకుల మంగ, సర్పంచ్‌లు దామెర ప్రభుదాస్, అర్జుల రమ, ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, బెల్లం రాజు, మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మండల కోర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, మండల నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిలువేరు సంపత్, ఏడేల్లి శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు.

లింగాలఘనపురం: తహసీల్దార్ వినయలత, ఎంపీడీవో సురేందర్‌నాయక్, ఎస్సై ప్రవీణ్, ఏఈ శంకరయ్య, సీఈవో ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ కరుణాకర్‌రాజు, పశువైద్యాదికారి అనిత, గ్రామపంచాయతీలో ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, కేమిడి యాదగిరి, అంగన్‌వాడీ టీచర్లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, గండి మంగవ్వ యాదగిరి , కేమిడి కవితా వెంకటేశ్, కేమిడి భిక్షపతి, మల్ల శ్రీశైలం, మేడె తిర్మల్, అన్నపూర్ణ, పుష్పకుమారి పాల్గొన్నారు. మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి సొంత కర్చులతో బూట్లను పంపిణీ చేశారు.

బచ్చన్నపేట: తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, ఏపీఎం నాగేశ్వర్‌రావు, ఎస్సై సతీష్, ఏపీజీవీబీ, సెంట్రల్ బ్యాంకు మేనేజర్లు గురుప్రీత్‌సింగ్, శివశంకర్, పీఏసీఎస్ వద్ద చైర్మన్ పూర్ణచందర్, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల తరపున బాలకిషన్‌గౌడ్, ఎల్లయ్య, రమేశ్, మహాత్మాచారి, నరేందర్,చంద్రారెడ్డి, చంద్రమౌళి, వేముల బాలరాజు జెండాలను ఆవిష్కరించారు. బచ్చన్నపేటలో సర్పంచ్ మల్లారెడ్డి, ఆలీంపూర్‌లో బాల్‌రెడ్డి, కొగడవటూరులో సతీష్‌రెడ్డి జెండాలను ఆవిష్కరించారు.

జఫర్‌గఢ్: ఎంపీడీవో శ్రీధర్‌స్వామి తహసీల్దార్ ఆంజనేయులు, ఎస్సై మహేందర్, వైద్యాధికారి రాజు, పశు వైద్యాధికారి విందు, ఏవో దీప్తి, జఫర్‌గఢ్ హెచ్ఎం గణేశ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కర్నాకర్‌రావు, గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ సింహాద్రీ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు.

క్యాంపు కార్యాలయంలో..

జనగామ, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : వికాస్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పోకల జమున పాల్గొన్న వేడుకల్లో ఇన్‌చార్జి కమిషనర్ చంద్రమౌళి, మార్కెట్ కార్యాలయం వద్ద ప్రథమ శ్రేణి కార్యదర్శి, జిల్లా గ్రంథలయంలో కార్యదర్శి జెండాలు ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో సీఈవో అనిల్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. జనగామ జడ్పీటీసీ నిమ్మతి దీపిక, ఎంపీపీ మేకల కళింగరాజు, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

బచ్చన్నపేటలో జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ విశాలాక్షి

లింగాలఘనపురం: జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ వినయలత

జనగామ రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నర్మెట: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు చింతకింది సురేష్

పాలకుర్తి రూరల్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో అశోక్‌కుమార్, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్: ఆర్డీవో కార్యాలయం ఆవరణలో జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో వాసం రామ్మూర్తి

జనగామ చౌరస్తా: కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సును గణతంత్ర వేడుకల్లో ప్రారంభించిన కలెక్టర్ శివలింగయ్య

చిల్పూరు: మండల కేంద్రంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సరస్వతి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★అతి తక్కువ ధరలో ప్లాట్లు.. 121 చ.గజాల ప్లాటు రూ. 2,40,000/- యాదగిరి గుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు) స్పాట్ రిజి||-100% వాస్తు, ఫెన్సింగ్, గేటు, సెక్యూరిటి కలదు. సెల్: 9030769178
NTW-323116

HOUSE FOR SALE

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

HOSTEL FOR SALE

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర. సెల్: 8328620934
NTW-323251

CHANGE OF NAME

★I, VALUSA VASAVI (Old Name), R/o. H.No. 16-4-840/c, Shivanagar, Warangal, hereby declare that, I have changed my name as CHERALA VASAVI (New name).
NTW-00

CHANGE OF NAME

★I, MATTA ADITH REDDY, S/o. M KARTHEEK REDDY, R/o. H.No. 6-2-41, Kakaji Colony, Hanmakonda Dist., T.S., Have Changed My Name as MATTA AADITH REDDY, S/o. M KARTHEEK REDDY.
NTW-5687

CHANGE OF NAME

★I, MATTA ARADYA SIRI REDDY, D/o. M KARTHEEK REDDY, R/o. H.No. 6-2-41, Kakaji Colony, Hanmakonda Dist., T.S., Have Changed My Name as MATTA AARADHYA SIRI REDDY, D/o. M KARTHEEK REDDY.
NTW-5686

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

రఘునాథపల్లిలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ యుగేందర్

దేవరుప్పుల: జెండాను ఎగురవేస్తున్న ఎంపీడీవో ఉమామహేశ్వర్

తరిగొప్పుల: జాతీయ జెండా ఎగురవేసి సెల్యూట్ చేస్తున్న ఎస్సై నరేశ్

కొడకండ్ల: జెండా ఆవిష్కరణ చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

జఫర్‌గఢ్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు

పాలకుర్తి రూరల్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకటేశం

కలెక్టర్ శివలింగయ్య చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్ కృష్ణప్రియ, జనగామ ఎస్సై శ్వేత, ఆర్టీసీ జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్న, అదనపు కలెక్టర్ సుహాసినీ, డీపీఆర్వో కార్యాలయ సిబ్బంది రేణుక, అలరించిన చిన్నారులు స్టేషన్ ఘన్‌పూర్: జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

చాకలి ఐలమ్మకు ఆశించిన ప్రాధాన్యం దక్కలేదు

- **స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**
- **తాటికొండలో ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ**

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 26: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మకు ఆశించినంత ప్రాధాన్యం, ప్రచారం దక్కలేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని తాటికొండలో రజక సంఘం మండల కన్వీనర్ అక్కనపల్లి అంజయ్య, కమిటీ సభ్యుడు అక్కనపల్లి సత్తయ్య, డ్రైవర్ వెంకటయ్య ఆధ్వర్యంలో విగ్రహ దాతలు సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి సహకారంతోపాటు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అక్కనపల్లి అంజయ్య అధ్యక్షతన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కులానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టిన ఐలమ్మ రజాకార్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటానికి అగ్రకులంలో పుట్టకపోవడం వల్లే తగిన ప్రాధాన్యం, ప్రచారం జరగలేదన్నారు. జనగామ మట్టి, నీటిలోనే పోరాట పటిమ ఉందని, చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మల్లన్నగండి రిజర్వాయర్ కుడికాలువ పనులను వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేసి తాటికొండ, జిట్టగూడం, మీదికొండ, కొత్తపల్లి, చాగల్లు, రాఘవాపూర్‌కు సాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.29కోట్లతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. వల్లభరాయుని చెరువు నింపి పొలాలకు సాగునీరు అందిస్తానని చెప్పారు. సర్పంచ్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మారపాక రాములు, తెలంగాణ రజక చేతివృత్తిదారుల రాష్ట్ర కార్యదర్శి ఆశయ్య, జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, కార్యదర్శి మాదార్, గౌడ సంఘం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం

ఎమ్మెల్యే పల్లాను కలిసిన టీఎన్జీవోస్

జనగామ చౌరస్తా, జనవరి 26: జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయం వద్ద టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరిగే టీఎన్జీవోస్ సంఘం భూమి పూజకు రావాల్సిందిగా ఆహ్వానించినట్లు ఖాజా షరీఫ్, శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వ ఉద్యోగులు కృషి చేయాలన్నారు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రాజనర్సయ్య, కోశాధికారి హఫీజ్, ఉపాధ్యక్షుడు చింత రాంనర్సయ్య, శ్రీధర్, నాగార్జున, శ్రీధర్‌బాబు, విష్ణు, స్టెల్లా, అరుణ, బందవరపు రాజేశ్, ఇంతియాజుద్దీన్, శైలజ, శ్రీనివాస్, అనిల్ కుమార్, శ్రీలత, శారద, సైదా పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

నర్మెట, జనవరి 26: మండలంలోని హన్మంతాపూర్ జడ్పీ స్కూల్ విద్యార్థులకు స్థానికుడైన మూల కిరణ్ తన తండ్రి మూల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం నోట్‌బుక్స్, పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. వెల్దండలో రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. సర్పంచులు పగడాల విజయానర్సయ్య, నర్ర వెంకటరమణారెడ్డి, వైస్ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, క్రాంతి యువజన సంఘం అధ